ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -349 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 18 నవంబర్ 2025



సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

## 45 మంది మృత్యువాత

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

# విషాద యాత్ర

హైదరాబాద్,:**నవంబర్17ఆంధ్ర ప్రగతి**
సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. **మిగతాది 2లో...**



## రేపే అన్నదాత సుఖీభవ

# నిధులు జమ

### కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత

### -అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు



అమరావతి, :**నవంబర్ 17 ,ఆంధ్ర ప్రగతి**
ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది. ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, **మిగతాది 2లో...**

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

### అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం

### ఢాకా ట్రిబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



ఢాకా,:**నవంబర్ఆంధ్ర ప్రగతి**
ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. **మిగతాది 2లో...**

## ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

### పాతాళంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం

### -హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక

న్యూఢిల్లీ,:**నవంబర్17ఆంధ్ర ప్రగతి** ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. **మిగతాది 2లో...**




## స్పీకర్‌కు సుప్రీంకోర్టు

# కొత్త డెడ్‌లైన్

### మరో 4 వారాల గడువు

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల విచారణ ప్రక్రియ ప్రారంభించానని, సమయం కావాలని కోరిన స్పీకర్
- ఇరుపక్షాల పిటిషన్లపై విచారణ 4 వారాలకు వాయిదా



న్యూఢిల్లీ,:**నవంబర్17ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు**మిగతాది 2లో...**

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరించడం లేదు

### ఏపి ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల




అమరావతి, **నవంబర్ 17ఆంధ్ర ప్రగతి**
విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో **మిగతాది 2లో...**

## 19న పుట్టపర్తికి ప్రధాని



అమరావతి,:**నవంబర్17ఆంధ్ర ప్రగతి** పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న పుట్టపర్తిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భక్తులకు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించింది. గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. అంతేకాకుండా సమీప జిల్లాలకు చెందిన జేసీ, 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐ బొమ్మ తో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

హైదరాబాద్,:**నవంబర్17ఆంధ్ర ప్రగతి**
పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. **మిగతాది 2లో...**



## పంచాయతీలకే ఎన్నికలు...!

- కోర్టు తీర్పు తర్వాతే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ ఎన్నికలు
- పార్టీ తరఫున బీసీలకు 42 శాతం టిక్కెట్లు
- డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్
- ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం
- ఉమ్రా యాత్రికుల మృతికి క్యాబినెట్ సంతాపం
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం
- గిగ్‌వర్కర్ల బిల్లుకూ ఆమోదం
- కొత్త విద్యుత్కేంద్రాల ఏర్పాటుపై మరోసారి అధ్యయనం



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విషాద యాత్ర



(మొదటి పేజీ తరువాయి)

నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# పంచాయతీలకే ముందుగా ఎన్నికలు...!

హైదరాబాద్ **నవంబర్17ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే జెడ్‌పీటీసీ, ఎమ్‌పీటీసీ, ఎంపీపీ ఎన్నికలను బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు తర్వాతే చేపట్టాలని నిర్ణయించారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహించాలని పేర్కొంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదన మేరకు దాదాపు రూ.3వేల కోట్ల నిధులు రావల్సి ఉందనీ, 2026 మార్చి నాటికి ఆ నిధులు మురిగిపోతాయనీ, అందువల్లే మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రెవెన్యూ, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అయితే కాంగ్రెస్‌పార్టీ తరఫున పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం టిక్కెట్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం లో మంత్రివర్గ సమావేశం జరిగింది. సౌదీ అరేబియాలో బస్సు ప్రమా దంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారం అందించాలనే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే మంత్రి అజహరుద్దీన్‌తో పాటు నాంపల్లి నియోజకవర్గం ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, మైనారిటీ విభాగానికి చెందిన ఒక ఉన్నఅధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని నిర్ణయించారు. చనిపోయినవారి మృతదేహాలను వారి మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు చేయాలనీ, బాధిత కుటుంబ సభ్యుల్లో ఒక్కో కుటుంబానికి ఇద్దరిని ప్రభుత్వ ఖర్చుతో సౌదీకి తీసుకెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 నిర్వహించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిలో రెండేండ్లలో ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను ఈ వేదిక ద్వారా వివరిస్తారు. అలాగే ఇదే వేదికపై నుంచి డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించేందుకూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్త విద్యుత్కేంద్రాల ఏర్పాటుపై మరోసారి అధ్యయనం చేయాలని క్యాబినెట్ సూచించింది.

**గిగ్ వర్కర్ల చట్టానికి ఆమోదం**

గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం, భద్రత కోసం తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్‌డ్ గిగ్ వర్కర్స్ రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ యాక్ట్ %–% 2025 బిల్లును రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్స్, ప్లాట్‌ఫాం బేస్డ్ వర్కర్స్‌కు ప్రయోజనం కలుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొబిలిటీ, ఫుడ్ డెలివరీ బాయ్స్, ఈ కామర్స్, లాజిస్టిక్స్ ఇతర రంగాల్లో గిగ్ వర్కర్లు, ఇండ్లలో పనిచేసేవారు తమపేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. త్వరలోనే అసెంబ్లీలో ఈ బిల్లును ప్రవేశపెట్టి చట్టరూపంలోకి తెస్తామన్నారు.

# స్పీకర్‌కు సుప్రీంకోర్టు కొత్త డెడ్‌లైన్

(మొదటి పేజీ తరువాయి)

వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. 2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకి అప్పగించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్ఐఏ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలువురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ కారు పేలుడుకు సంబంధించి సోమవారం మరో వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాని అలియాస్ డానిష్?ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ కారు బ్లాస్ట్ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో డానిష్‌కు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాంబ్ పేలుడు కోసం ఉమర్ నబీకి డానిష్ సాంకేతిక సహాయం అందించాడని.. డ్రోన్ల ద్వారా ఉగ్రవాద దాడులకు సహకరించాడని అధికారులు వెల్లడించారు.

# విశాఖ ఉక్కు ప్రైవీటీకరించడం లేదు

(మొదటి పేజీ తరువాయి)

వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యూలర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యూలర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ఎ÷–లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.

# ఐ బొమ్మ తో సినీ పరిశ్రమకు తీరని నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు చేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు.



ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు.

# రేపే అన్నదాత సుఖీభవ నిధులు జమ

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా



ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

--------------

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 18 నవంబర్ 2025

# నంద్యాలలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:**
నంద్యాల పట్టణంలోని పాలకేంద్రం పక్కన ఉన్న మురారి కాటన్ మిల్ ప్రాంగణంలో, నంద్యాల పట్టణంలో రైతులకు ఉపశమనం కల్పించే దిశగా నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా పత్తి



రైతులకు సరైన మద్దతు ధర లభించేలా ఈ కొనుగోలు కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. దళారుల వ్యవస్థను తొలగించి, పారదర్శకతతో కూడిన కొనుగోళ్లను ప్రోత్సహించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేరుగా కేంద్రంలో పత్తిని విక్రయించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్.ఎమ్.డి. ఫయాజ్ , చాబోలు ఇలియాస్ ,బద్రి శెట్టి రవి, రంగ ప్రసాద్, జనసేన పబ్బతి రవి, విజయ గౌరీ, కాల్వ శీను, ధనుంజయ, డైరెక్టర్ మునియార్ ఖలీల్, మరియు నంద్యాల మార్కెట్ యార్డ్ అధికారులు, మిల్లు ఓనర్లు, స్థానిక రైతులు, మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాను కుష్ట వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:**
నంద్యాల జిల్లాను కుష్ట వ్యాధి గ్రహీత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, తదితర అధికారులతో కలిసి జాతీయ కుష్ట వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... ఈనెల 17వ తేదీ నుంచి నవంబర్ 30 వరకు కుష్ట వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కార్యక్రమాన్ని వైద్యాధికారులు సిబ్బంది పకడ్బందీగా చేపట్టి జిల్లాను కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కుష్ట వ్యాధి "మైకో బ్యాక్టీరియం లెప్రే" అను బ్యాక్టీరియా వలన వస్తుందన్నారు. ఈ క్రిములు తుమ్మడం, దగ్గడం వలన వ్యాప్తి చెందుతాయన్నారు. ఈ వ్యాధి లక్షణాలు కనిపించుటకు ఐదు నుంచి ఏడు సంవత్సరాలు పడుతుందన్నారు. చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, పొడలు నొప్పి కూడిన నరములు, కాళ్లు లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు, పాదాలు, నరములలో తిమ్మిర్లుగా అనిపించడం, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండటం వంటి లక్షణాలు ఉంటాయని ఈ వ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.

## జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 17:**
జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని తమ చామనందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జూమ్ వీసీ ద్వారా డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ పై జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, ఐసిడిఎస్ పిడి, లతో డిస్టిక్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి



గణియా మాట్లాడుతూ....డౌరీ ఇచ్చుకోవడం పుచ్చుకోవడం చట్టరీత్యా నేరమని జిల్లాలో డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్ ను పక్కాగా పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.డౌరీ పైన ఎక్కడైనా నేరాలు జరిగినట్లయితే జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, లకు అరెస్టు చేయడం పెనాల్టీ వేయడం వంటి హక్కులు ఉంటాయన్నారు. డౌరీ కేసు కింద ఎవరైనా డౌరీ మర్డర్, డౌరీ డెత్ లు జరిగినట్లయితే బాధిత కుటుంబ సభ్యులకు 50,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో డౌరీ నేరాలు హత్యలు పూర్తిగా నివారించేందుకు డౌరీ ప్రొహిబిషన్ యాక్టును పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డౌరీ యాక్ట్ కు సంబంధించిన పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శిరివెళ్ళ విద్యార్థులు.

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 17:**రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ అన్నారు. స్కూల్ లైఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళకు చెందిన, విద్యార్థిని ,విద్యార్థులు అండర్ 17 విభాగంలో పదవ తరగతి విద్యార్థులు నవనీత ఎనిమిదో తరగతి విద్యార్థి మహబూబ్ బాషా అండర్ 14 విభాగంలో నాజియా వెస్ట్ గోదావరి కడప జిల్లా పులివెందులలో విభాగంలో నాజియా,ఈనెల 21 వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షైక్షావలితెలియజేశారు.

## మహానంది క్షేత్రానికి పోటెత్తిన భక్తులు.





**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 17:** మహానంది క్షేత్రానికి కార్తీకమాస పర్వదిన సందర్భంగా చివరి సోమవారం భక్తులు పోటెత్తారు. క్షేత్రంలోని ప్రధాన కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని పునీతులయ్యారు. ముఖ్యంగా మహిళ భక్తులు క్షేత్రంలోని ముందు బాగాన మరియు కోనేరులు, పంచలింగాల ప్రాంతాల్లో దీపాలను వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకుగాను మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్పెషల్ పార్టీ మరియు మఫ్టీ పోలీసులు నిరంతరం నిఘా కొనసాగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చూసుకున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లకాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భక్తులకు క్యూలైన్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ స్థానిక సిబ్బందికి సూచనలు చేస్తూ స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం భక్తులకు అందే విధంగా చర్యలు చేపట్టారు.

## ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన సర్వే కాను వేగవంతం చేయాలి.

**స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 100% పన్ను వసూలు చేయాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:**
ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ లోపల పూర్తి చేయాలన్నారు. ఆవాస్ ప్లస్ గ్రామిన్ యోజన-2024 సర్వే కార్యక్రమం జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని మండలాలన్నీ చాలా వెనుకబడి



ఉన్నాయని హౌసింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలంటే తప్పకుండా ఈ సర్వే పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు డి ఎల్ డి వో లు పంచాయతీరాజ్ ఎస్ ఈ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్వే పనులను పర్యవేక్షించాలన్నారు.
జిల్లాలో స్వర్ణ పంచాయతీలకు సంబంధించి 2025-26, సంవత్సరానికి సంబంధించి వచ్చే మార్చి 31వ తేదీ లోపల పన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు.
నంద్యాల జిల్లాలో 3,14,652 ఇల్లకు సంబంధించి 10.51 కోట్లు పన్ను వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం రూ. 9,74,000/- పన్ను వసూలు చేయడం జరిగిందని మిగతా మొత్తం పన్ను వసూలు చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు జూనియర్ అసిస్టెంట్లు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదు.

**అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి.**
**అర్జీలను నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలి.**
**భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి.**
**పిజిఆర్ఎస్ లో 140 అర్జీలు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 17:**
జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డిఆర్ఓ రామునాయక్, ఎస్డిసిలు, డిఆర్డివి పీడి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ వారికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఉండాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించిరీ ఓపెన్ కి తావు లేకుండా చూడాలన్నారు.జిల్లాలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని రెవెన్యూ అధికారులు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అలా పరిష్కరించడం వల్ల ప్రజలకు అధికారులపై నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ ను కూడా ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తోందని ఈ విషయాన్ని అధికారులు గుర్తించి ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడాలన్నారు. ఇకనుంచి జిల్లా అధికారులు పిజిఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.
1.నంద్యాల మండలం, కానాల గ్రామానికి చెందిన ఏ. మనోహర్ తమ కుమార్తె శృతి పుట్టుక నుండి కాళ్లు చేతులు పని చేయక మాటలు రాక మంచానికే పరిమితమై ఉంది. ఈమెకు ప్రస్తుతం 90 శాతం వికలాంగత్వంతో 6, వేల రూపాయలు పెన్షన్ వస్తుంది ఈ పెన్షన్ ను 15 వేలకు పెంచెదరని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.
2.నంద్యాల జిల్లా, ఆత్మకూరులో ఉన్న సమీకృత ఇంటిగ్రేటెడ్ బాలల వసతి గృహం నందు విద్యార్థులకు సమయానికి భోజనం పెట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ పై కఠిన చర్య తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.
3.జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా వేయడం జరిగిందని మొక్కజొన్నకు గిట్టిబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిరివెళ్ల మండలానికి చెందిన పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై140 అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ నవంబర్ 17:**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి 81 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై



పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.
చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

# కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన డీఎంహెచ్వో.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:**
కుష్టి వ్యాధి సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య శాఖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరావు వెంకటరమణ జెండా ఊపి సోమవారం నాడు ప్రారంభించారు.అంతేకాకుండా డీఎంహెచ్వో వెంకటరమణ సంచార ప్రచార రథం ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ..వైద్య సిబ్బందికి ఇంటింటి సర్వే లో ఆశా కార్యకర్త లు మరియు మేల్ వాలంటీర్స్, ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరిని పరీక్షించి, కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమం నవంబర్ 17 నుంచి నవంబర్ 37వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. అదేవిధంగా నంద్యాల జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ,వైద్యసిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ నివారణాధికారి శ్రీమతి డా"ఎం. శారద బాయి, డి ఎం ఓ డా" టి. తేజేశ్విని మరియు పార మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై టిడిపి నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ నవంబర్ 17:**
హిందూపూర్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని టిడిపి నాయకులు దాడి ప్రజాస్వామ్యానికి చెంప పట్టు దీన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకుండా ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా పరిగణించాలి.కూటమి ప్రభుత్వానికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఆశతో ప్రజలు ఓటు వేయడం జరిగింది. హామీలు అమలు చేయకపోతే ప్రజల తరఫున ప్రజల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నించమని ప్రతిపక్ష హోదా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇవ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం హామీ అవలను పక్కనపెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను భయభ్రాంతులకు గురిచేసి వారిని కేసులతో బెదిరించి అణిచివేయాలని చూస్తుంది. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గతంలో కూడా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న చిరంజీవి ని ఇదేవిధంగా దుర్భాసలాడాడు మరి ఇప్పుడు ఈ అంశాన్ని ఇప్పటివరకు ఖండించలేదు ఇది దేనికి సంకేతం, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్ట చంద్రబాబు గారు ఇచ్చిన 123 హామీలు మరియు నారా లోకేష్ ఇచ్చిన 33 హామీలు మరియు పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ కేసులకు భయపడదని కచ్చితంగా ప్రజల తరఫున పోరాటం చేసి ఈ ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేస్తుందని హెచ్చరిస్తున్నాం.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్.

## పంట నష్టం లబ్ధిదారుల గుర్తింపులో లోపాలు. -కౌలు రైతులకు దక్కని ప్రభుత్వ పథకాలు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 17:**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా కమిటీలు సంయుక్తంగా నంద్యాల జిల్లా కలెక్టర్ గారిని కలిసి పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, మద్దతు ధరల అమలు, పంట నష్టపరిహారం చెల్లించాలని, ఎన్యూమరేషన్ లో జరిగిన లోపాలను అరికట్టాలని, కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అన్ని అమలు చేయాలని, దేవాలయ భూములు కౌలుకు సాగు చేసి నష్టపోయిన రైతులందరికీ మరో రెండు సంవత్సరాలు ఉచితంగా దేవాలయ భూములు కౌలుకు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామ చంద్రుడు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జి. నరసింహ, ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, ఉపాధ్యక్షుడు మార్క్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం నుండి ఇంకా స్పష్టత రాలేదని, ప్రభుత్వ ఆర్థిక శాఖ వద్ద అనుమతి కోసం ప్రయత్నం జరుగుతున్నదని కలెక్టర్ గారు , మార్కెఫెడ్ అధికారులు చెప్పగా అందుకు సంబంధించిన రైతు సంఘం నాయకులు ఎంతకాలమని కాలయాపన చేస్తారు, కొనుగోలు కేంద్రాలు పెట్టగలరా, లేదా, ఎప్పుడు ఏర్పాటు చేస్తారు, స్పష్టంగా చెప్పాలని, రైతుల వద్ద పొలాల్లో, కల్లా లలో పంటలు ఉన్నప్పుడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, వారు మధ్య దళారులకు అమ్ముకున్న తర్వాత ఏర్పాటు చేయడం వల్ల ఏం ప్రయోజనం ఉంటుంది, ప్రభుత్వం మధ్య దళారులకు మేలు చేయడం కోసమేనా అని రైతు సంఘం నాయకులు గట్టిగా అడగగా జిల్లా కలెక్టర్ వెంటనే మా వైపు నుంచి ప్రయత్నం జరుగుతున్నది, వీలైనంతవరకు ఈరోజు సాయంత్రం లోపల కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతి వస్తుంది, వచ్చిన వెంటనే కొనుగోలు ఏర్పాట్లు అవసరమైన చర్యలు అన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అంతేకాకుండా అధిక వర్షాలు, తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని గుర్తించి ,లబ్ధిదారులను ఎంపిక చేయడంలో వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, వాస్తవంగా నష్టపోయిన రైతులకు, మరియు కౌలు రైతులకు అన్యాయం జరిగిందని పేర్లతో వివరాలు ఇవ్వగా వాటిపై వెంటనే విచారణ చేయించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే దేవాదాయ భూములు కౌలుకు సాగు చేసుకుని నష్టపోయిన వారి విషయం సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి మేలు జరిగేలా చర్యలు తీసుకుంటాను అని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కపాస్ యాప్ నమోదులో, స్లాట్ బుకింగ్ లో పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీసీఐ అధికారులు మరియు రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు గారు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గారు త్వరలోనే మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. అనంతరం కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, టి.రామచంద్రుడు,పి. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుఫాను అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని, అన్యుమరేషన్ లో భారీగా లోపాలు జరిగాయని, ఈ క్రాప్ నమోదు ఆధారంగా కౌలు రైతులను గుర్తించాలని, రాష్ట్రవ్యాప్తంగా మద్యల దళారుల దోపిడీకి ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని, మద్దతు ధరలు ప్రకటించి గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, వాటిని అమలు చేయడంలో ఎందుకంత నిర్లక్ష్యం వహిస్తున్నారని, పంట కొనుగోలు కేంద్రాలు ఆలస్యం జరిగే కొద్దీ రైతుల వద్ద ఉన్న మొత్తం పంటలు దళారుల చేతుల్లోకి వెళ్తున్నాయని తద్వారా మధ్య దళారులకు మేలు చేసే ప్రభుత్వం అవుతుందని, ఇప్పటికే నంద్యాల జిల్లాలో సగభాగం మొక్కజొన్నలు కింట 1600 నుండి 1800 లోపు రేటుకు అమ్ముకుంటున్నారని, పత్తి కేజీ 42 50 రూపాయలు లోపు ధరకు సగం మంది రైతులు అమ్ముకున్నారని, వరి కోతలు ప్రారంభమై 76 కేజీల నంద్యాల సోనా రకంబస్తా కేవలం 13 00 రూపాయలకు అమ్ముకొని నష్టపోతున్నారు. గత నెల రోజుల క్రితం ఏర్పాటు చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు నేటికీ ఏర్పాటు చేయకపోవడం మూలంగా జిల్లాల్లో మొక్కజొన్న, వరి, పత్తి పంటలు పండించిన రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు పెట్టిమద్దతు ధరలు అమలు చేసి జిల్లాలోని రైతులు ,కౌలు రైతులు నష్టపోకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీమోన్, ఆశీర్వాదం, కరిముల్లా తదితర రైతులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారికి వెన్నాభిషేకం.

## -లోక కళ్యాణం కోసం పంచాంబృత అభిషేకాలు.



**నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్17:**
నంద్యాల పట్టణం సంజీవనగర్ లో వెలిసిన శ్రీ కోదండ రామాలయంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి వెన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు.సంజీవనగర్ శ్రీ కోదండ రామాలయంలో శివాలయం ప్రధాన అర్చకులు గోపి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి వెన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు.పవిత్రమైన కార్తీక్ మాసం చివరి సోమవారం కావడంతో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కి లోక కళ్యాణం కోసం మహా దేవుడికి వెన్నతో ,వెన్నాభిషేకం నిర్వహించారు.వెన్నాభిషేకం అనంతరం స్వామి వారికి పంచస్మృత అభిషేకాలు,విశేష అర్చనలు చేశారు.అభిషేకానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పంచాక్షరి మంత్రం జపిస్తూ,ఓం నమః శివాయ అని స్మరించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారికి విశేష అలంకరణలు చేసి,మహా మంగళహారతులు ఇచ్చారు.భక్తులకు ఆశీర్వాదాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు.



# హామీ నెరవేర్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 17:**
నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని జమ్మిచెట్టు వద్ద గతంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భక్తుల సౌకర్యం మేరకు బోర్ వేపిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా ఆదివారం రూ. 2.70 లక్షల వ్యయంతోఎంపీ నిధులతో పవర్ బోర్ వేయడం జరిగిందని నందికొట్కూరు మున్సిపాలిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పట్టణ జమ్మిచెట్టు ఉత్సవ సమితి సభ్యులు బీటెక్ రాజు, శ్రీధర్ వెంకటేష్, శేఖర్, భాను ప్రకాష్, నాగ్ రాజు, రేవంత్, తదితరులు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం రోజు జమ్మిచిట్టుకు ప్రత్యేక పూజలు చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇక్కడి భక్తుల ఇబ్బందులు చూసి, భక్తులవిన్నపం మేరకు బోర్ వేయిస్తా అని మాట ఇవ్వడం, ఆ హామీ మేరకు పవర్ బోర్ వేయడం జరిగిందని, మా అభ్యర్థనను అంగీకరించి భక్తుల సౌకర్యార్థం బోర్ వేయించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యేలు పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 17:**
మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీశైలం, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, కాటాసాని రామిరెడ్డి పూజలు చేశారు. ఆదివారం వీరికి ఆలయ ఏఈవో మధు, వైసీపీ నాయకులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం,



కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట శ్రీశైలం నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీకులు మధుసూదన్ రెడ్డి, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

---

# గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో మొదటి సం" స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం.

## ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి.




**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 17:** స్థానిక-మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల గంగుల తిమ్మారెడ్డి కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇంద్రావతి తెలిపారు. ఈనెల 17-వి ఏ - తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుగుతాయని కావున బి ఏ, బీఎస్సీ, బీకాంలలో కంప్యూటర్, జువాలజీ, హిస్టరీ, కెమిస్ట్రీ కోర్సులు ఉన్నాయని , ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోనూటకు కళాశాలకు తమ సర్టిఫికెట్లు అన్నిటితో పాటు కళాశాల ఫీజు చెల్లించి పైన తెలిపిన కోర్సులలో చేరవచ్చునని చేరిన వారు మరుసటి రోజే నుండి కళాశాలకు హాజరు కావచ్చునని ప్రిన్సిపల్ తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 18 నవంబర్ 2025

## మానవత్వం చాటుకున్న బిసి రాజారెడ్డి.!

-రోడ్డు ప్రమాదానికి గురైన వృద్ధురాలిని సొంత వాహనంలో బనగానపల్లె ఆసుపత్రికి తరలింపు

-మెరుగైన చికిత్స కోసం నంద్యాల ఆసుపత్రికి పంపించిన బిసి రాజారెడ్డి





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 17:** బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వృద్ధురాలిని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్యాపిలి పట్టణానికి చెందిన వృద్ధురాలు కడ సోమవారం సందర్భంగా యాగంటి క్షేత్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఆమె బంధువు వెంట మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో దద్దనాల చెరువు వద్ద రోడ్డు ప్రమాదానికి గురై కింద పడడంతో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే మార్గంలో బనగానపల్లెకు వస్తున్న బిసి రాజారెడ్డి సంఘటన గమనించి వెంటనే ఆమెను తన సొంత వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు గాయాల పాలైన వృద్ధురాలు బిసి రాజారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ దిశను మార్చే చారిత్రాత్మక వేదిక
# విశాఖ సిఐఐ సమ్మిట్.

## న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:** ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నందికొట్కూరు ఎమ్మెల్యే గీతా జయసూర్య మాట్లాడుతూ సిఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాకుండా , ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని అన్నారు. పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారని. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యేకంగా కంపెనీలను గైడ్ చేశారని . ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ అందుకు భిన్నంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కట్టాయన్నారు . ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు రూపకల్పన చేసి, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెట్టుబడులకు అన్ని అనుమతులు వేగంగా ఇవ్వడం వంటివి పరిశ్రమలు ఆకర్షణకు ప్రధాన కారణమన్నారు . రెండు రోజుల్లోనే భారీ ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకొని పెట్టుబడుల వర్షం కురిపించడం చంద్రబాబు, లోకేష్ గారికి పెట్టుబడుల పట్ల ఉన్న స్పష్టమైన విజన్ ను చూపిందని మొత్తం 613 ఒప్పందాల ద్వారా రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరుగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్పైకి వచ్చిందని నిరూపించిందని. సదస్సుకు ఒక రోజు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల వరద మొదలైంది. రూ.3,65,304 కోట్లు పెట్టుబడులతో 1,26,471 ఉద్యోగావకాశాలు సృష్టించే 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం చూస్తుంటే ప్రభుత్వంపై పారిశ్రామికవేత్తలో విశ్వాసం ఎలా ఉందో తేటతెల్లమైందని. తొలి రోజు ఒక్కరోజే రూ.8.26 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు, వాటి ద్వారా 12.05 లక్షల ఉద్యోగాలు నమోదవడం ఏపీ అభివృద్ధికి గట్టి బలం అని. ఏపీ సీఆర్డీఏ, ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మున్సిపల్ వంటి కీలక శాఖల్లో ఒప్పందాలు కుదరడం పెట్టుబడులను సమగ్రంగా ఆకర్షిస్తున్న ప్రభుత్వ నైపుణ్యాన్ని చూపిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని. జగన్ రెడ్డి విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్ళిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పరి సురేష్ కుమార్, దూదేకుల దస్తగిరి పాల్గొన్నారు.

## స్వాములను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ ,బిక్ష కార్యక్రమాలు.

రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ నవంబర్ 17:** కార్తీక మాసం పవిత్ర శుభ సందర్భంగా బోయలకుంట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వారి నివాసంలో బోయల కుంట్లతో పాటు పరిసర గ్రామాలకు చెందిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు బిక్ష కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పవిత్ర మాలలు ధరించి దీక్షలో ఉన్న స్వాములు గృహంలో ప్రవేశించగానే శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం స్వాములు కార్తీక మాసానికి ప్రత్యేకమైన దేవతారాధనలు, పూజలు చేసి గ్రామానికి, కుటుంబానికి శుభాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆశీర్వదించారు.పూజల అనంతరం జరిగిన బిక్ష కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు అత్యంత , భక్తితో స్వాములకు బిక్ష సమర్పించారు. తరువాత స్వాములు భగవన్నామ స్మరణతో భక్తి గీతాలు ఆలపిస్తూ భజన కార్యక్రమం నిర్వహించగా, ఆ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో నిండిపోయింది.చివరగా స్వాములు కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందిస్తూ, ఇటువంటి పవిత్ర సేవను కార్తీక మాసంలో నిర్వహించడాన్ని సంతోషంగా భావిస్తూ శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ గుండం మల్లికార్జున స్వామి సేవలో బిసి రాజారెడ్డి.

- వైభవంగా కార్తీక కడ సోమవారం ఉత్సవాలు. - ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి.

- రైతు సంబరాలను ప్రారంభించిన బిసి రాజారెడ్డి.-హోరాహోరీగా సాగుతున్న బండలాగుడు పోటీలు.







**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 17:** బనగానపల్లె మండలం పసుపల గ్రామ శివారులో వెలసిన శ్రీ గుండం మల్లికార్జున స్వామి ఆలయంలో బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక కడ సోమవారం శుభ సందర్భంగా శివచంద్ర ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బిసి రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయం వద్ద చేరుకున్న బిసి రాజారెడ్డికి ఆలయ చైర్మన్ సిద్దేశ్వరప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి శ్రీ గుండం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శివచంద్ర ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో మంత్రాలయంకు చెందిన శ్రీ పండిత్ గౌతమి స్వామి బృందం వారు ఆలయంలో ఉదయం గణపతి హోమం, రుద్ర, శ్రీ లక్ష్మీనరసింహ, నవగ్రహ, మృత్యుంజయ, ధన్వంతరి , సుదర్శన హోమాలను నిర్వహించారు. అనంతరం కార్తీక కడ సోమవారం ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రైతు సంబరాలను బిసి రాజారెడ్డి ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనేందుకు 20 ఎడ్ల జతలు రాగా బండలాగుడు పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. పోటీలో పాల్గొంటున్న ఎద్దుల యజమానులకు బిసి రాజారెడ్డి చేతుల మీదుగా శాలువా కప్పి సత్కరించారు. శ్రీ గుండం మల్లికార్జున స్వామి క్షేత్రం నందు శివచంద్ర ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో కార్తీక మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం అభినందనీయం బిసి రాజారెడ్డి అన్నారు. ఆలయంలో ప్రత్యేక హోమాలు, రైతు సంబరాలు ఏర్పాటు చేసి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు శివచంద్ర ప్రసాద్ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్తీక మాసోత్సవాలకు విచ్చేసిన వేలాది మంది భక్త జనానికి ఉదయం అల్పాహారం , మధ్యాహ్నం భోజనం వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భూషన్న, ఆలయ చైర్మన్ సిద్ధేశ్వరప్ప, షేక్షావ లి, బాల నాయుడు, మధుసూదన్ నాయుడు, ఓబులేసు, తిరుపతి నాయక్, జయ నాయక్, అశోక్ నాయక్ పాల్గొన్నారు.

**మార్మోగిన భక్తుల శివనామస్మరణ తో మార్మోగిన యాగంటి క్షేత్రం.**

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు.**

**రూ. 75 వేల వెండిహారతి పలక విరాళం.**

# కడపటి సోమవారం భక్తులతో
# పోటెత్తిన యాగంటి క్షేత్రం.!



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె,నవంబర్ 17:** కార్తిక కడపటి సోమవారం సందర్భంగా బనగానపల్లె మండలంలోని పలు శైవక్షేత్రాలు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల శివనామస్మరణలతో మార్మోగాయి తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివాలయాలను ,క్షేత్రాలను సందర్శించి శివయ్యకు ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. ప్రధానంగా ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి క్షేత్రానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. పెద్ద పుష్కరిణిలో పుణ్యస్నానాలను ఆచరించిన భక్త జనం క్యూలైన్లలో వెళ్లి ఉమామహేశ్వరులను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం గాలిగోపురం ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ..ఆలయం ముఖ్య కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ పాండురంగారెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి ఆలయ సిబ్బంది భక్తుల రద్దీని అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా క్యూలైన్ పర్యవేక్షణ జరిపి భక్తులకు గర్భాలయంలో స్వామివారి అభిషేకాలకు, స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తూ ప్రతిఒక్కరికి త్వరితగతిన స్వామివారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకై పెద్దకొనేరు నుండి మెట్ల మార్గంలో చలువ పందిళు వేసి, దేవాలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం, ప్రత్యేకంగా పులిహోర ప్రసాదాలను అందజేశారు. రాత్రి జాగరణ సందర్భంగా రేలా రేలా ప్రదర్శన ఏర్పాటు చేశారు.

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వెండి హారతి విరాళం**

పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటసాని దంపతులు స్వామివారికి రూ. 75 వేల విలువగలా 500 గ్రాముల వెండి హారతిని ఆలయ కార్యనిర్వహణాధికారి పాండురంగారెడ్డికి అందచేశారు.





**భారీ పోలీసు బందోబస్తు**

కడపటి సోమవారం సందర్భంగా యాగంటికీ పెద్దఎత్తున తరలివచ్చిన భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్సైలు దుగ్గిరెడ్డి, అవుకు ఎస్సై రాజారెడ్డి లు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

**భక్తుల సేవలో తరించిన అన్నదాన సత్రాలు**

కడసోమవారం సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు క్షేత్రంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన,రెడ్ల, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, యాదవ, లింగబలిజ అన్న దానసత్రాల వారు భక్తులకు నిరంతర అన్నదాన వితరణ చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## 35 కోట్ల భారీ మోసం.. నలుగురు అరెస్ట్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:**కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు దొర్నిపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నెం. 95/2025 కేసులో నిందితులు నలుగురిని ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ ఆధ్వర్యంలో 16 నవంబర్ సాయంత్రం దొర్నిపాడు%–%కొండాపురం ప్రాంతంలో పోలీసులు అరెస్ట్ చేశారు. **అరెస్టు అయిన నిందితులు:** అంతపు రాజా రెడ్డి (అనంతపురం జిల్లా)సింగతల ఉమా మహేశ్వర రెడ్డి (నంద్యాల జిల్లా)బాచిరెడ్డి వీరా రెడ్డి (దొర్నిపాడు)బాచిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (దొర్నిపాడు)**కేసు వివరాలు:** ఉద్యోగాలు ఇస్తామని ప్రజలను నమ్మబలికి గ్రామాల వారీగా భారీగా డిపాజిట్లు వసూలు చేసినట్లు విచారణలో తెలిసింది. మొదట కుటుంబ సభ్యులకు డబ్బులు చెల్లించి నమ్మకం కల్పించి తరువాత మరింత మందిని చేర్చుకున్నారు. దీంవల్ల అనంతపురం జిల్లా గొడ్డుమర్రి గ్రామంలో 250 మంది, దొర్నిపాడు గ్రామంలో 950 మంది సహా మొత్తం 1200 మందినుంచి 35 కోట్లకు పైగా వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు.చెల్లింపులు నిలిపివేయడంతో కేసులు నమోదవుతాయనే భయంతో నిందితులు పరారీలో ఉండగా, పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి ల్యాప్‌టాపులు, మొబైల్ ఫోన్లు, ప్రామిసరీ నోట్ కాపీలు స్వాధీనం చేసుకున్నారు. **పోలీసుల హెచ్చరిక:**సులభంగా డబ్బు వస్తుందని చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత పథకాలపై నమ్మకం పెట్టొద్దని డీఎస్పీ కె. ప్రమోద్ విజ్ఞప్తి చేశారు.మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చిన్నారికి ఆర్థిక సహాయం చేసిన టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 17:**నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు నివాసం ఉంటున్న సింగర గాళ్ల రవి కూతురికి అనారోగ్యంతో పక్షవాతం వల్ల గత కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నది మెరుగైన వైద్యం కోసం డాక్టర్ ని కలవాలని ఏమైనా సహాయం చేయమని ఇంచార్జ్ బుగ్గరాముడు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఫయాజ్ ఆదేశాల మేరకు చిన్నారి వైద్య ఖర్చుల కోసం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు హిమామ్ హుస్సేన్ వడ్డే నాగేంద్ర పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రలో విషాద దుర్ఘటన దురదృష్టకరం.

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబరు 17:**



సౌదీ అరేబియా లో జరిగిన రోడ్డు ప్రమాద దుర్ఘటన పై ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.పవిత్ర ఉమ్రా యాత్ర లో భాగంగా, సౌది అరేబియాలోని మక్కా నగరం నుండి యాత్రికులతో బయలుదేరిన బస్సు, మదీనా నగరానికి 30 కి. మీ. దూరంలోని అల్ ముఫ్రిహాత్ ప్రాంతంలో డీజల్ ట్యాంకర్ ను ఢీ కొట్టడంవల్ల బస్సులోని 42 మంది యాత్రికులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్రా యాత్ర విషాద దుర్ఘటన లో హైదరాబాద్ తో పాటు,పలు తెలంగాణ జిల్లాలకు చెందిన ఉమ్రా యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.మృతుల ఆత్మకు శాంతి కలగాలని, ఆ అల్లాహ్ వారికి స్వర్గ ప్రాప్తిని కల్గించాలని, వారి కుటుంబాలకు మనోస్థైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబాలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## వెలుగోడులో మంగళవారం నుండి తితిదే ధార్మిక కార్యక్రమాలు.

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.



**ఆంధ్ర ప్రగతి వెలుగోడు నవంబర్ 17:**
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణం, రాజావీధిలో వెలసిన శ్రీరామాలయం నందు ( అమ్మవారిశాల ప్రక్కన) ప్రముఖ పురాణపండితులు శ్రీనివాస రామానుజదాసుచే మంగళవారం సాయంత్రం 6 గం. నుండి శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను సత్సంగం సభ్యులతో కలిసి కార్యక్రమం జరుగు ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన వైదిక ధర్మాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేయాలనే సంకల్పంతో తిరుమల తిరుపతి దేవస్థానములు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వెలుగోడులోని వివిధ ధార్మిక సంస్థలు, భజన బృందాలు, సాంస్కృతిక బృందాలు అందరు కూడా ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు లాలం శ్రీనివాసులు, వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం కార్యదర్శి తాళ్లూరి సంజీవరాయ ప్రసాద్, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం అధ్యక్షులు లాలం సుధాకర్, సత్సంగం సభ్యులు టి. కళ్యాణి, శారదమ్మ, లక్ష్మీదేవి, మల్లీశ్వరి, కలావతి, లక్ష్మిసుభాషిణి, శారదా, సుచిత్ర, పుష్పావతి, సత్యావతి, లత, కాంతమ్మ, దేవలక్షుమ్మ, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కడప లో రాష్ట్ర స్థాయి ఇస్తేమా.!

### 2026 జనవరి 23,24,25 తేదీల్లో నిర్వహణకు భారీ ఏర్పాట్లు. -ఇస్తేమా నిర్వహణ ఏర్పాట్లపై మైనారిటీ మంత్రి ఫరూక్ సమీక్ష.





**ఆంధ్ర ప్రగతి కడప,నవంబరు 17:**
కడప లో వచ్చే ఏడాది జనవరి 23,24,25 తేదీల్లో రాష్ట్రస్థాయి ఇస్తేమా ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఇస్తేమాకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కడప జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి ఫరూక్ అదేశించారు.
సోమవారంకలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన నమాజ్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరుకాగా కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి లు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్,జిల్లా ఎస్పీ విశ్వనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ,మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమాన్ని కడప జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జనవరిలో మూడు రోజుల పాటు జరిగే ఇస్తేమా విజయవంతం కోసం నమాజ్ కార్యవర్గ కమిటీ సభ్యులు, అధికారులు తమ విధులను బాధ్యతగా సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఇస్తేమాకు తరలివచ్చే వారందరికీ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి రోడ్ మ్యాప్ ప్రణాళిక, త్రాగునీరు, విద్యుత్, మెడికల్,ట్రాఫిక్, బందోబస్తు,ఫైర్ సేఫ్టీ,బ్యారికేడ్లు వంటి తదితర అంశాలపై మంత్రి ఫరూక్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇస్తేమా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... 2026 జనవరి లో మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి ఇస్తేమా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడానికి పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే వివిధ శాఖల అధికారులకు మౌలిక వసతులు కల్పనలు, వివిధ రకాల విధులు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.ఇస్తేమా నిర్వహణ కు సంబంధించి కొప్పర్తి ఏపీఐఐసీ ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు.ఆంధ్ర ప్రదేశ్ తో పాటు తెలంగాణ, దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ పెద్దలు హాజరుకానున్నారని, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇస్తేమా ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, కార్యవర్గ కమిటీలు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ జిల్లా ఎస్పీ విశ్వనాథన్ సూచించారు. జిల్లా ఎస్పీ విశ్వనాథన్ మాట్లాడుతూ అత్యంత పకడ్బందీగా భద్రత ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,కడప కమిషనర్ మనోజ్ రెడ్డి,కార్య వర్గ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

### ఐబొమ్మ రవి అరెస్ట్ తో అప్రమత్తం కావాలి -పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ

### కమిషన్‌ను కలిసి అభినందించిన చిరంజీవి తదితరులు

హైదరాబాద్,**నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి**



సినీ ఇండస్ట్రీ మీద చాలామంది ఆధారపడి ఉన్నారని వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ అనంతరం చిరంజీవి మాట్లాడారు. అంతకుముందు సౌదీ ప్రమాదంలో మృతులకు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ పైరసీ నుంచి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూనే ఉన్నాం. ఇండస్ట్రీ మీద పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్షల మంది ఆధారపడి ఉన్నారు. లైట్‌బాయ్ దగ్గర నుంచి పెద్దపెద్ద డైరెక్టర్ల వరకూ ఇండస్ట్రీపై ఆధారపడి ఉన్నారు. ఇంతమంది కష్టాన్ని ఒకడు దౌర్జన్యంగా దోచుకోవడం.. తిరిగి పోలీసులకే సవాలు విసరడాన్ని తట్టుకోలేకపోయాం. ఇలాంటి సమయంలో గత సీపీ సీవీ ఆనంద్ అనంతరం సజ్జనార్ చాలా కృషి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజలు కూడా సినిమా తమదిగా భావించాలి, పైరసీ చూడొద్దు. ఈ ఏడాది కూడా చాలా సినిమాలు పైరసీ చేశారు. దీనివల్ల ఎంతో నష్టం జరిగింది. త్వరలో రాజమౌళి గొప్ప సినిమా తీయనున్నారు. అప్పుడు మన ఖ్యాతి ఖండాంతరాలు విస్తరిస్తుంది. ఆ సమయంలోను పైరసీ పెనుసవాలుగా ఉంటుంది. ఇండస్ట్రీ బాధను అర్థం చేసుకున్నందుకు పోలీసులను అభినందిస్తున్నట్లు చిరంజీవి అన్నారు. పోలీసులకు ధన్యవాదాలు. ఇది సినిమాలో సూపర్ హిట్ సన్నివేశంలా ఉంది. విలన్ ఛాలెంజ్ చేస్తే రెండు నెలల తర్వాత హీరో అతడిని కటకటాల వెనక వేసినట్లు ఉంది. భస్మాసురుడి హస్తంలా తన తలమీద తనే చేయిపెట్టుకున్నాడు. పోలీసులతో ఆటలొద్దు. ఈ సందర్భంగా ఒక్కటే చెప్పాలనుకుంటున్నా.. ఏదీ ఉచితంగా రాదు. ఒకవేళ అలా వస్తే దాని వెనక పెద్ద ప్రమాదం పొంచి ఉంటుంది. అది చావు వరకూ తీసుకెళ్తుంది. 'సినిమాలేగా ఏముంది ఫ్రీగా చూస్తున్నాం' అని అందరూ అనుకుంటున్నారు. పైరసీ చేసే వాళ్లేం సంఘసేవ చేయడం లేదు. పెద్దపెద్ద సర్వర్లు ఉపయోగించి పైరసీ చేస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? మేము వాళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు.. మా సినిమాలను పైరసీ చేసి సంపాదిస్తున్నారు. అంటే మీరు ఇస్తున్నారు. మీ వ్యక్తిగత డేటాను అమ్మడం వల్ల ఇస్తున్నారు. ఈ పర్సనల్ డేటా అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. మీ పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఈ–మెయిల్ ఐడీ ఉంటే చాలు మీరు సైబర్ బారిన పడతారు. ఈ డేటాను క్రిమినల్స్‌కు అమ్ముతున్నారు. మీరు నంబరే కదా అని ఎంటర్ చేస్తున్నారు. దాని మూలంగా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. డబ్బులు పోవడమే కాదు.. ప్రాణాలు పోయే వరకూ వెళ్తోంది. ఈ పైరసీ వల్ల మాకంటే మీరే ఎక్కువ నష్టపోతున్నారు. అర్థం చేసుకోండి. ఇలాంటి పైరసీ వెబ్‌సైట్లలో ఉచితంగా సినిమాలు చూసి ఇబ్బందుల్లో పడకండని రాజమౌళి సినీ అభిమానులకు సూచించారు.

# రైలులో పాతనేరస్తులు?

### బోగీలో రక్తం మరకలు, - సీఐ సతీష్ కుమార్ కేసులో ఎన్నో డౌట్స్

అమరావతి,**నవంబర్ 17 ఆంధ్ర ప్రగతి**



పరకామణి చోరీ కేసులో కీలక సాక్షి, గుంతకల్లు జీఆర్పీ సీఐ సతీష్ కుమార్ మరణంపై మిస్టరీ వీడటం లేదు. తలపై బలమైన గాయాలు ఉండటం, ఛాతీ భాగంలో ఎముకలు విరిగిపోవడంతో సతీష్ కుమార్ హత్యకు గురయ్యాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనేది పోలీసులు తేల్చుకోలేకపోతున్నారు. తమ అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు ఘటన స్థలిలో సీన్ రీకనస్ట్రక్షన్ చేశారు. సతీష్ కుమార్ బరువు ఉన్న బొమ్మలను రైలు నుంచి తోసివేసి డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించారు. దీనిద్వారా సతీష్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నా, లేక ప్రమాదవశాత్తూ పడిపోయిన ఏయే భాగాల్లో దెబ్బలు తగిలే అవకాశం ఉంది? ఎంత తీవ్రమైన గాయాలు తగిలే పరిస్థితి ఉందని విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో కేసులో మిస్టరీని ఛేదించేందుకు 15 బృందాలు అనేక విధాలుగా దర్యాప్తు చేస్తున్నాయి. ఈ నెల 13న గుంతకల్లులో రాయలసీమ ఎక్స్ ప్రెస్ ఎక్కిన సీఐ సతీష్ కుమార్ కేవలం గంట వ్యవధిలోనే మరణించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అసలు రైలులో ఏం జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్న వారు పలు అంశాలపై సమాచారాన్ని సేకరిస్తున్నట్లు చెబుతున్నారు. రైలులో మొత్తం ఎంతమంది ప్రయాణికులు ఉన్నారు? వారిలో ఎవరైనా పాత నేరస్తులు, అనుమానితులు ఉన్నారా? అనేది ఆరా తీస్తున్నారు. అదేవిధంగా రైలు బోగీలో ఏమైనా ఘర్షణ జరిగిన ఆనవాళ్లు ఉన్నాయా? ఆ బోగీలో ఎవరెవరు ఉన్నారు? వారు సతీష్ కుమార్ ను చూశారా? అనేది విచారిస్తున్నారని చెబుతున్నారు. ఇక రైలులో సతీష్ కుమార్ లగేజీ ఆయన రిజర్వు చేసుకున్న సీటు వద్ద కాకుండా, వేరే చోట ఉన్నట్లు తిరుపతిలో రైల్వే పోలీసులు గుర్తించారని చెబుతున్నారు. అదేవిధంగా ప్రయాణికుల జాబితాను పరిశీలించగా, అందులో దాదాపు 13 మంది పాత నేరస్తులు ప్రయాణించారని, వారు వివిధ బోగీల్లో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. వీరిలో ముగ్గురు సతీష్ కుమార్ ప్రయాణించిన ఏసీ కంపార్టుమెంట్ లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారని సమాచారం. మిగిలిన వారిలో ఎస్–4లో ఒకరు, ఎస్–5లో ఇద్దరు, ఎస్-6లో ఇద్దరు, ఎస్–7లో ఇద్దరు, బీ–1లో ఒకరు, బీ–5లో ఒకరు, బీ–6లో ఒకరు ఉన్నట్లు గుర్తించారు. వీరంతా ఎక్కడ ట్రైన్ ఎక్కారు? ఎక్కడ దిగారన్న కోణంలో విచారణ చేస్తున్నారు. కాగా, ఈ కేసు చిక్కుముడి వీడాలంటే.. సతీశ్ కుమార్ గుంతకల్లు నుంచి కోమలి వరకు ప్రయాణించిన 'గంటే' కీలకమని పోలీసులు భావిస్తున్నారు. ఆ గంటలో ఏం జరిగిందనేదే తేలాల్సివుంది. ఇప్పటివరకు సరైన ఆధారాలు ఏవీ లభించలేదనే టాక్ వినిపిస్తోంది. దీంతో సతీష్ కుమార్ మరణం వెనుక మిస్టరీని ఛేదించడం పోలీసులకు పెద్ద సవాల్ గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు.హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది.ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్?లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

# మైఖేల్ వాన్ నోటి దురుసు



భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురువుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖేల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండియా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు.మరోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది. గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

# హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?



భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమవ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది.జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

# గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి. కోల్‌కతాలో స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్ ఘోరంగా విఫలమయ్యారు. అయినా సరే, గువాహటిలో కూడా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్‌నే తయారు చేయాలని టీమిండియా మొగ్గు చూపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గువాహటిలో భారత్-సౌతాఫ్రికా మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా స్పిన్‌కు అనుకూలించే వికెట్‌ను తయారు చేస్తే, భారత బ్యాట్స్‌మెన్‌కు మళ్లీ కష్టాలు తప్పకపోవచ్చు. గతంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో ఓడిపోయింది. వెస్టిండీస్‌పై గెలిచినా, వారికి నాణ్యమైన స్పిన్నర్లు లేరు. కానీ ఇప్పుడు సౌతాఫ్రికా జట్టులోని స్పిన్నర్లు భారత బ్యాట్స్‌మెన్‌ను బాగా ఇబ్బంది పెడుతున్నారు. ఇలాంటి సమయంలో కూడా పిచ్ స్వభావాన్ని మార్చకుండా స్పిన్ పిచ్‌పైనే ఆధారపడాలని అనుకోవడం క్లీన్ స్వీప్ ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లేనని విమర్శలు వినిపిస్తున్నాయి.టీమిండియాకు మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉండకపోవడం. తొలి టెస్ట్ సమయంలో ఆయన మెడకు గాయం కావడంతో ఐసీయూలో కూడా చికిత్స తీసుకున్నారు. దీంతో గువాహటి టెస్ట్‌లో గిల్ ఆడటం కష్టమే అని తెలుస్తోంది. ఒకవేళ గిల్ ఆడకపోతే అతని స్థానంలో యువ ఆటగాళ్లు సాయి సుదర్శన్ లేదా దేవదత్ పడిక్కల్‌లో ఒకరికి తుది జట్టులో అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. కెప్టెన్ లేకపోవడం, పైగా పిచ్ విషయంలో రిస్క్ తీసుకోవడం.. ఇవన్నీ కలిపి గువాహటి టెస్ట్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూడాలి.

# స్పిన్నర్ అమిత్ శుక్లా విధ్వంసం



రంజీ ట్రోఫీలో హర్యానా జట్టు అమిత్ శుక్లా అనే డేంజరస్ ప్లేయర్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. అవును, ఈ ఎడమచేతి వాటం బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మొత్తం హర్యానా జట్టు 111 పరుగులకే ఆలౌట్ అయింది. అమిత్ శుక్లా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 27 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆటగాడు తన ఐదు వికెట్లను కేవలం ఐదు ఓవర్లలోనే పడగొట్టాడు. ఈ ఐదు ఓవర్లలో అతను ఒక్క పరుగు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. అమిత్ శుక్లా ఈ డేంజరస్ బౌలింగ్ కారణంగా, సర్వీసెస్ హర్యానాపై 94 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. జట్టు కేవలం 205 పరుగులకే పరిమితమైంది.అమిత్ శుక్లా రెండో బంతి నుంచే హర్యానాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. మొదట ఓపెనర్ యువరాజ్ సింగ్‌ను 1 పరుగుకే అవుట్ చేశాడు. ఆ తర్వాత మయాంక్ శాండిల్య, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్‌లను అవుట్ చేశాడు. అమిత్ శుక్లా తన మొదటి 5 మెయిడెన్ ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఆ తర్వాత శుక్లా తన ఐదు వికెట్ల పరుగును పూర్తి చేసిన తర్వాత మరో మూడు వికెట్లు పడగొట్టాడు, కపిల్ హుడా, పార్థ్ శివ్, అన్షుల్ కాంబోజ్‌లను అవుట్ చేసి హర్యానాను 111 పరుగులకే ఆలౌట్ చేశాడు. అమిత్ శుక్లా 14 సంవత్సరాలు క్రికెట్ బంతిని ముట్టుకోలేదు. ఆ తర్వాత, అతను లక్నోలోని ఇండియన్ ఆర్మీ మైదానంలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. అమిత్ శుక్లా తండ్రి, స్వయంగా ఆర్మీ సైనికుడు, తన కొడుకు క్రికెటర్ కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. అమిత్ శుక్లాకు 18 సంవత్సరాల వయసులో, అతనికి మోడలింగ్ ఆఫర్ వచ్చింది. కానీ అతను క్రికెట్‌ను ఎంచుకున్నాడు. అమిత్ శుక్లా కెరీర్ గురించి చెప్పాలంటే, అతని వయసు కేవలం 22 సంవత్సరాలు. 7 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో 32 వికెట్లు పడగొట్టాడు. అతను 6 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసుకున్నాడు. ఇంకా, అతను బ్యాటింగ్ కూడా చేయగలడు. అమిత్ శుక్లా ఇదే ప్రదర్శన కొనసాగిస్తే, అతను ఐపీఎల్‌లో కూడా తన ప్రదర్శనను చూసే అవకాశం త్వరలోనే రావొచ్చని తెలుస్తోంది.

# మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలి

**• మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా**

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. స్పిన్ పిచ్‌లను పక్కనపెట్టి సమతూకమైన వికెట్లపై ఆడాలని తెలిపాడు. స్పిన్నర్లతో కలిసి షమీ జట్టుకు విజయాలు అందిస్తాడని చెప్పాడు.రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌కు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌ను గంభీర్ తయారు చేయించగా భారత బ్యాటర్లు తడబడ్డారు. గింగిరాలు తిరిగిన బంతిని ఆడలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు.తాజాగా ఈ పరాజయం స్పందించిన గంగూలీ.. టీమిండియా తమ ప్రణాళికలను మార్చుకోవాలని సూచించాడు. 'గౌతమ్ గంభీర్ అంటే నాకు చాలా ఇష్టం. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2007 టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా అతను ఇంకొన్నాళ్లు కొనసాగుతాడు. అయితే గంభీర్ టెస్ట్ మ్యాచ్‌ల కోసం మంచి పిచ్‌లు ఎంచుకోవాలి. టెస్ట్ జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలి. భారత పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలపై గంభీర్ నమ్మకం ఉంచాలి. స్పిన్నర్లు, పేసర్లు కలిసి మ్యాచ్‌లు గెలిపిస్తారు. సమతూకమైన వికెట్లపై ఆడాలి. గంభీర్ ఈ విధంగా ఆలోచిస్తాడని ఆశిస్తున్నా. భారత బ్యాటర్లు 350-400 పరుగులు చేయకపోతే మ్యాచ్‌లు గెలవలేరు. ఇంగ్లండ్ పర్యటనలో భారత బ్యాటర్లు రాణించడంతోనే రెండు మ్యాచ్ గెలిచారు. గంభీర్ మంచి పిచ్‌లను ఎంచుకొని ఆటగాళ్లపై నమ్మకం ఉంచాలి. అంతేకాకుండా టెస్ట్‌లను ఐదు రోజుల్లో గెలవాలి కానీ మూడు రోజుల్లో కాదు'అని గంగూలీ చెప్పుకొచ్చాడు. 2023లో ఆఖరి మ్యాచ్ ఆడిన మహమ్మద్ షమీ.. ఫిట్‌నెస్ సమస్యలతో జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించినా ఇంగ్లండ్ పర్యటనతో పాటు వెస్టిండీస్, సౌతాఫ్రికాతో టెస్ట్‌ల సిరీస్‌లకు షమీని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. ఫిట్‌నెస్ సమస్యలు ఉండటంతోనే షమీని పరిగణలోకి తీసుకోలేదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. కానీ షమీ రంజీ ట్రోఫీలో 4 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టాడు.





# డిసెంబర్ 25న దండోరా

విలక్షణ నటులు శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'దండోరా' . రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఉదయం ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే ఫక్తు తెలంగాణ మాండలికంలో వ్యంగ్యంగా తెరకెక్కించిన చిత్రంగా తెలుస్తోండగా, ముఖ్యంగా నాలుగు పుస్తకాలు చదివి లోకమంతా తెలిసినోడి లెక్క మాట్లాడకు... నీకు తెలియని లోకం ఇంకోటి ఉంది అంటూ సాగే డైలాగులు, సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మీరూ ఓ లుక్కేయండి. గతంలో నేషనల్ అవార్డ్ దక్కించుకున్న చిత్రం 'కలర్ ఫోటో',ఆపై నవ్వులు పూయించిన 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ 'దండోరా' చిత్రాన్ని నిర్మించారు. మురళీ కాంత్ దర్శకత్వం వహించాడు. మార్క్ కె. రాబిన్ సంగీతం అందించాడు.

# గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

## ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం

ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.





# తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

## సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసఠఇనీనిని।ఇబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

# వచ్చే ఏడాది పెళ్ళి పీటలు ఎక్కబోతున్నా

## తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి



మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.

# రూమర్లపై త్రిష ఫైర్..

## ఇంకెంతమందితో పెళ్లి చేస్తారంటూ ఆగ్రహం



దక్షిణాది సీనియర్ నటి త్రిష కృష్ణన్ తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న నిరాధారమైన ప్రచారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా తన పెళ్లి, రాజకీయ రంగ ప్రవేశం గురించి వస్తున్న పుకార్లను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.

స్నేహితులతో దిగిన ఫొటోలను వక్రీకరించి, అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేయడంపై త్రిష మండిపడ్డారు. "నేను ఎవరితో ఫొటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారు?" అంటూ సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నిరాధార వార్తలు తనకు అసహ్యం కలిగిస్తున్నాయని, ఫేక్ న్యూస్ ప్రచారాన్ని వెంటనే ఆపాలని ఆమె పరోక్షంగా హెచ్చరించారు.

ఇక సినిమాల విషయానికొస్తే, త్రిష చాలా కాలం తర్వాత తెలుగులో ఓ భారీ చిత్రంలో నటిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వస్తున్న 'విశ్వంభర' సినిమాలో ఆమె హీరోయిన్‌గా చేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో ఈ యాక్షన్-ఫాంటసీ చిత్రం తెరకెక్కుతోంది.దాదాపు రూ.150 కోట్ల బడ్జెట్‌తో అత్యాధునిక గ్రాఫిక్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. మొదట 2025 సంక్రాంతికి విడుదల చేయాలని భావించినా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం 'విశ్వంభర' చిత్రాన్ని 2026 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఘట్టమనేని వారసుడి మూవీలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కూతురు..

## అధికారిక ప్రకటన చేసిన డైరెక్టర్



ఘట్టమనేని కుటుంబం నుంచి మరో యువ కథానాయకుడు వెండితెరకు పరిచయం కాబోతున్న సంగతి తెలిసిందే. దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు కుమారుడైన జయకృష్ణ ఘట్టమనేని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. '%=ॳ%100', 'మంగళవారం' వంటి విజయవంతమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. కొంతకాలంగా ప్రచారంలో ఉన్నట్లుగానే, ఈ సినిమాలో బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా థడానిని హీరోయిన్‌గా అధికారికంగా ఖరారు చేశారు. ఈ విషయాన్ని దర్శకుడు అజయ్ భూపతి సోషల్ మీడియా ద్వారా ప్రకటిస్తూ రాషా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బైక్‌పై జీన్స్, బ్లాక్ టీ షర్ట్‌లో కూర్చుని ఉన్న రాషా లుక్ ఆకట్టుకుంటోంది. "%ూదీ%-4 ప్రాజెక్ట్‌లోకి జాతీయ సంచలనం రాషా థడానిని స్వాగతిస్తున్నాం. ఆమె నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రేక్షకులు కచ్చితంగా ఆమెతో ప్రేమలో పడతారు" అని ఆయన పేర్కొన్నారు.' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ సమర్పణలో చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. కొండల నేపథ్యంలో సాగే ఓ వాస్తవిక ప్రేమకథగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాతో రాషా థడాని టాలీవుడ్‌కు పరిచయం అవుతుండటంతో, జయకృష్ణ-రాషా జోడీపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.